RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# ఇకముందు బెనిఫిట్ షోలు రద్దు



### టిక్కెట్ల పెంపు ప్రతిపాదనలు ఉపసంహరణ
### రేవతి కుటుంబానికి 25 ఆర్థిక సాయం ప్రకటించిన ప్రభుత్వం

**హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు):** సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.25 లక్షలు అందించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ఇకపై సినిమా విడుదలకు ముందు రోజు ఎలాంటి బెనిఫిట్ షోలు ఉండవని స్పష్టం చేశారు. అలాంటివాటికి అనుమతులు ఇవ్వబోమని అన్నారు. టికెట్ల రేట్ల పెంపునకూ అనుమతివ్వబోమని పేర్కొన్నారు. తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి కుటుంబానికి పరిహారం ఇస్తామన్న హామీని అల్లు అర్జున్ నిలబెట్టుకోలేదన్నారు. శ్రీతేజ్ వైద్య చికిత్స కోసం అయ్యే ఖర్చును ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై విపక్ష ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ ప్రస్తావించగా సిఎం రేవంత్ తీవ్రంగా స్పందించారు.

# మేడ్చల్ మెట్రోకు అడుగులు..!



మేడ్చల్ మెట్రో రైల్ సాధన సమితి సభ్యులు మెట్రో ఎండి ఎన్వీఎస్ రెడ్డికి వినత పత్రం సమర్పిస్తున్న దృశ్యం



ప్యారడైజ్ నుండి మేడ్చల్ వరకు మెట్రో పొడిగించాలని ఎండి ఎన్ వి ఎస్ రెడ్డి తో సాధన సమితి సభ్యులు కూలంకషంగ చర్చిస్తున్న దృశ్యం

హైదరాబాద్– ప్రభాత సూర్యుడు: 'మేడ్చల్ మెట్రోకు మల్లారెడ్డి అడ్డం" అంటూ మేడ్చల్ మెట్రోపై డిసెంబర్ 13న 'ప్రభాత సూర్యుడు' దినప్రతిక ప్రచురించిన కథనానికి రేవంత్ సర్కార్ లో కదలికలు మొదలయ్యాయి. మేడ్చల్ కు మెట్రో కావాలంటూ వస్తున్న వినతులను పరిశీలంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెట్రో అధికారులకు అదేశించారు. శనివారం మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులు మెట్రో యండి ఎన్ వి ఎస్ రెడ్డి కలిసి వినతి పత్రాన్ని అందజేసారు. సుచిత్ర, కొంపల్లి, కండ్లకోయ, పేట్ బషీర బాగ్, గుండ్ల పోచంపల్లి, అయోధ్య సర్కిల్, డైరీ ఫాం రోడ్డు తదితర ప్రాంతాల మెట్రో సాధన సమితి సభ్యులు మెట్రో యండి ఎన్ వి ఎస్ రెడ్డిని కలిసిన సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజల నుండి పెద్ద ఎత్తున ప్యారడైస్ నుండి మేడ్చల్ వరకు మేట్రో రైల్ పొడిగించాలని వస్తున్న డిమాండ్లు సియం రేవంత్ రెడ్డి వరకు వెళ్ళిందని మెట్రో యండి ఎన్ వి ఎస్ రెడ్డి వివరించినట్లు మెట్రో సాధన సమితి సభ్యులు ప్రభాత సూర్యుడు ప్రత్యేక ప్రతినిధికి శనివారం తెలిపారు. వాస్తవానికి మేడ్చల్ వరకు మెట్రో సేవలు అవసరమని మెట్రో యాజమన్యం సైతం భావస్తుందని ఎన్ వి ఎస్ రెడ్డి తెలిపినట్లు మెట్రో సాధన సమితి సభ్యులు పేర్కొన్నారు. కండ్లకొయలో ఐటి పార్క్ రానుండంతో ఉద్యోగ, ఉపాది అవకాశాలు పెరిగి, రానున్న రోజుల్లో ప్రస్తుత జన సాంద్రతకు అదనంగా రెట్టింపు జనంతో కిక్కిరిసి పోనుందని అన్నారు. మేడ్చల్ చుట్టూ అత్యధిక విద్యా సంస్థలు ఆవరించి ఉండటంతో మెట్రో ఏర్పడితే ఆర్థిక భారం తగ్గుతుందని, రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని ఎన్ వి ఎస్ రెడ్డికి వివరించనట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో మేడ్చల్ మెట్రో సాధన సమితి కోర్ కమిటీ సభ్యులు ఓరగంటి వెంకటేశ్వర్లు యాదవ్, మేడ్చల్ జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పోతూరి సుధాకర్ రెడ్డి, కైటియూ సభ్యులు లాలం నాగరాజు, గౌలీకర మహేష్ తదితరులు కలిసారు.




# అమిత్ షా అహంకారపూరిత వ్యాకలు వెనక్కి తీసుకోవాలి:

**అబ్దుల్లాపూర్‌మెట్ (ప్రభాత సూర్యుడు):** సిపిఐ నిండు భారత పార్లమెంట్‌లో రాజ్యాంగ నిర్మాత Dr BR అంబేద్కర్ పేరు ఉచ్చరిస్తూ పదే పదే అవహేళన చేసిన, మతోన్మాద బ్రాహ్మణ వాద కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షాను భర్తరఫ్ చేయాలి, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల సమితి ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి చౌరస్తాలో దిష్టి బొమ్మను దగ్ధం చేయటం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యలో ఓటు ద్వారా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కల్పించిన హక్కు వలన అధికారంలోకి వచ్చిన దేశ హెూమ్ మంత్రి ఇలా అనుచిత వాక్యాలు చేయటం సాహించరానిదని, అతని అగ్రకుల బ్రాహ్మణ మనువాద బుద్ధి చూపించాడని, నిండు పార్లమెంట్‌లో అలా మాట్లాడటం సిగ్గుమాలిన పని గాఅన్నారు, దేశఅభివృద్ధికి దిశ నిర్దేశం భారత రాజ్యాంగం ద్వారా చూపిన గొప్ప మహనుభావుడు, భారత రత్న అంబేద్కర్ అందిరికి 140 కోట్ల భారతీయులకు దేవుడనే విషయం బీజేపీ మనువాద పార్టీలు గుర్తు చేసుకోవాలన్నారు, ఎన్నికల్లో జైభీమ్, జయహెూ అంబేద్కర్ అంటూ నంగనాచి వేషాలు వేసినప్పుడు, బీసీ ఎస్సి, ఎస్టీ ఇతర మైనారిటీ ఓట్లు పొందినప్పుడు తెలువదా అంబేద్కర్ గొప్ప అంటూ చురక అంటించారు, తక్షణమే క్షమాపణ చెప్పాలి మరొక్క సారి ఇలాంటి మాటలు ఎవరన్నా ఈ దేశ ప్రజలు మీపై భౌతిక దాడులకు వెనకాడపోరాని హెచ్చరించారు, అంబేద్కర్‌ను భారత రాజ్యాంగంనీ ముట్టుకోవాలని చుస్తే మీ అంతు చూస్తామని ఈ సందర్భంగా హెచ్చరిక చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిపిఐ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు అజ్మీర్ హరిసింగ్ నాయక్, పొన్నాల యాదగిరి, కేతరాజు నర్సింహా, దాసరి ప్రసాద్, తగిలి మధు, సిహెచ్ నారాయణ రెడ్డి, డౌల రాములు, నారాయణ, శ్రీనివాస్ సాగర్ చందన, సుజాత, దేవమ్మ, క్రాంతి నిరంజన్,సైదులు ముదిరాజ్ యాదగిరి, సాయిలు,వీరేష్, వినోద్, గణేష్, నర్సింహా భానుమోహన్ తదితరులు పాల్గొన్నారు!

# ఎక్సైజ్ పాలసీలో కొత్త ట్విస్ట్

### కేజ్రీవాల్ విచారణకు ఇడికి గవర్నర్‌కు అనుమతి



**న్యూఢిల్లీ, (ప్రభాత సూర్యుడు):** వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ పాలసీ కేసులో ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌ను విచారించడానికి ఇడికి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా అనుమతి మంజూరు చేశారు. ఈ కేసులో కేజీవ్రాల్ విచారణకు అనుమతించాలని డిసెంబర్ 5న ఇడి గవర్నర్‌ని కోరింది. తాజాగా శనివారం గవర్నర్ సక్సేనా ఇడికి అనుమతిని మంజూరు చేశారు. ఈగా, లిక్కర్ పాలసీలో ఆప్ నేతలు అవినీతికి పాల్పడ్డారని బిజెపి నేతలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్, ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాలు జైలుకి వెళ్లారు. తిరిగి బెయిల్‌పై బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఈ కేసులో కేజీవ్రాల్, సిసోడియా దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానమివ్వడానికి ఇడికి ఢిల్లీ హైకోర్టు శుక్రవారం అదనపు సమయం ఇచ్చింది.

# కాలుష్య కోరల నుండి కాపాడుకుందాం

### ఎలక్ట్రిక్ వాహనాలను వాడుదాం.. మాజీ జిల్లా ఫైర్ అధికారి బాసిరెడ్డి నరసింహారెడ్డి



జిల్లా మాజీ ఫైర్ అధికారి బాసిరెడ్డి నరసింహారెడ్డిని శాలువాతో సత్కరిస్తున్న డి ఎలక్ట్రానిక్ షోరూమ్ యజమాని దీపక్ కబాడీ



డి ఎలక్ట్రానిక్ స్కూటర్ల యజమాని కబాడీ దీపక్ కుమార్ పట్లోళ్ల వినోద్ రెడ్డిని శాలువా వేసి సత్కరిస్తున్న దృశ్యం

నిత్యం కాలుష్యం వెదజల్లే కాలుష్య కారక వాహనాలను తరిమి కాలుష్య రహిత ఎలక్ట్రికల్ వాహనాలను వాడి ఆరోగ్యాలను కాపాడుకుందామని మాజీ జిల్లా ఫైర్ అధికారి బాసిరెడ్డి నర్సింహారెడ్డి అన్నారు. శనివారం పటాన్ చెరువులో నూతన డి ఎలక్ట్రిక్ వాహనాల షోరూంను సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ కబాడీ దీపక్ కుమార్ పటాన్ చెరువులో డి ఎలక్ట్రానిక్ స్కూటర్ల పేరుతో షోరూము ప్రారంభించడం సంతోషంగా ఉన్నదని అన్నారు. వాహనాల వినియోగదారులు అందరూ ఎలక్ట్రిక్ వాహనాలు వాడడమే శ్రేయస్కరమని అన్నారు. రేటు పరంగా చూసిన అతి తక్కువ ధరకే టూవీలర్ ఎలక్ట్రిక్ వాహనం అందుబాటులో ఉండడం. ఎటువంటి రిజిస్ట్రేషన్ లేకుండా ఉండడం. హెల్మెట్ల నిబంధనలు కూడా లేకపోవడం సామాన్య కుటుంబాలకు చేరువ అయ్యే వాహనాలని బాసిరెడ్డి నరసింహారెడ్డి పేర్కొన్నారు. డి ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూం యజమాని దీపక్ కబాడీ మాట్లాడుతూ తాము అనుకున్న దాని కంటే బుకింగులు జరుగుతున్నాయని అన్నారు. తమ మీద అభిమానంతో అంచలంచెలుగా ఎదిగిన నన్ను పెద్దలందరు వచ్చి ఆదరించి, ఆశీర్వదించడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. బాసిరెడ్డి నరసింహారెడ్డి తో పాటు వినోద్ రెడ్డి, రవీందర్ గిరి, పవన్ తదితరులు షోరూంకు వచ్చిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కబాడీ దీపక్ కుమార్ వచ్చిన అతిథులకు శాలువాలతో సత్కరించడం జరిగింది.


# నిత్య అధ్యాయనుడు సామాజిక మార్పు, కూర్పుల మేధావుడు మన మధుసూధనుడు

### సోచ్.... నిజంగా ఓ సోచ్ పుస్తకమే.....
### వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే గ్రంథమే
### మన మధుసూధనుడి సోచ్ పుస్తక రచనలు...

**హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు):** ఉద్యమాల పోరుగడ్డ, నల్లగొండ జిల్లా మారుమూల గ్రామ వెలిమల గ్రామంలో వెలసిన ఓ పోరు బిడ్డ, నిత్యం అసంతృప్తి లో తృప్తిగా ఉన్నట్లు బయటకు కనబడకుండా నటిస్తూ, తృప్తిగా ఉన్నట్లు కనిపిస్తూ, అందరినీ ఉత్తేజ పరుస్తూ, అధ్యయనమే జీవితం గా ఎంచుకుని ముసలి తనములో సైతం ఇంకా ఏదో సాధించాలనే తపనతో ఆశాజీవిగా జీవిస్తూ, పూర్వ సహచరులను గుర్తు చేస్తూ, అక్షరమే ఆయుదంగా చేపట్టి ముందుకు జీవన ప్రయాణం చేస్తున్న మధుసూదనుడు జీవిత మధుర పరిమళాలు విరజల్లె పుస్తక రచనలు సోచ్ పుస్తక రచనలు. తృప్తిగా జీవిస్తున్నా??? అంటూ నటిస్తూ మేథో మదనము చేసి రచించిన పుస్తకమే సోచ్... పుస్తక గ్రంథం. నల్లగొండ జిల్లా ముద్దుబిడ్డ వెలిమెల గ్రామ మట్టిబిడ్డ మధుసూదన రెడ్డి రచనలు చదువవాల్సిందే!!!! నలుగురు పంచుకోవాల్సిందే!!! సామాజిక, ఆర్థిక అంశాలపై దృష్టి పెట్టాల్సిందే??... ఎంతో కష్టపడుతూ, ఉమ్మడి నల్లగొండ జిల్లా బీబీనగర్ ప్రాంతంలో పాఠశాలను ఏర్పాటు చేసుకొని, చిన్నారులకు సామాజిక విద్యా బుద్ధులు నేర్పుతూ, చిన్నారులను భావి భారత మేధావులను తయారు చేస్తూ ప్రగతిశీల భావాలలను నూరి పోస్తూ విద్యార్థులకు సామాజిక బాధ్యత నేర్పుతూ, వృత్తిపరంగా బిజీ ఉంటూ, రచించిన పుస్తకమే" సోచ్" పుస్తకం. ప్రభాత సూర్యుడు పత్రిక పాఠక మహాశయుల తో పాటు, సమస్త ప్రజలకు కొండవీటి మధుసూధన రెడ్డి రచించిన "సోచ్" పుస్తక రచనలను, వ్యాసాలను, కవితలను చదవాలని కోరుకుంటున్నాము. మార్పు కోసం మార్పు కాదు!! మన కోసం మార్పు కావాలి!! అని రచించిన సామాజిక గ్రంథమే సోచ్.. చదువండి!!! ఆలోచించండి!! సామాజిక మార్పులో భాగస్వాములు కండి అని తెలియచేప్పే మహా గ్రంథం, సామాజిక బాధ్యతలు తెలియచేసే గొప్ప పుస్తకం, చదువండి ఆదరించండి మధుసూదన రెడ్డి ఆలోచనలను ఆదరించండి.




నల్లగొండ జిల్లా పోరుగడ్డ, మారుమూల వెలిమెల గ్రామ ముద్దుబిడ్డ, నిత్య అధ్యయనుడు కొండవీటి మధుసూదన రెడ్డి మెదడు నుండి జారిపడ్డ గొప్ప వ్యాసరచన, గ్రంథం




కొండవీటి మధుసూదన రెడ్డి పుట్టుక, చేసిన సామాజిక ఉద్యమాలు వాటి పూర్వపరాలపై విశ్లేషిస్తున్న సంపూర్తి సమాచారం

# విద్యార్థులు కళాశాలలకే పరిమితం కాకూడదు

### లైబ్రరీలే నిజమైన దేవాలయాలు: - ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్






**హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు):** విద్యార్థులు కళాశాల, పాఠశాలల తరగతుల కే పరిమితం కాకూడదని తరచూ లైబ్రరీలో పుస్తక పఠనలు చేయాలని పటాన్ చెరువు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ అన్నారు. పటాన్చెరు ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులతో గ్రంథాలయాల సందర్శన రెండురోజుల టూరును ప్రారంభిస్తూ మాట్లాడారు. విద్యార్థులతో గ్రంథాలయ టూర్ శుక్రవారం, శనివారము రెండు రోజుల టూర్లో భాగంగా హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయం మెయిన్ లైబ్రరీ, శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్రభాష



నిలయం, ఎన్టీఆర్ స్టేడియంలో బుక్ ఫేర్, అఫ్జల్ గంజ్ సెంట్రల్ లైబ్రరీ, నవచేతన బుక్ హౌస్ తదితర ప్రాంతాలలోని విద్యార్థులతో లైబ్రరీలను సందర్శించడమే కాకుండా పరిశోధనకు కావాల్సిన సమాచారన్ని సేకరించామని అన్నారు. ఈ పరిశోధనా టూర్ కు తెలుగు విభాగం అధిపతి డాక్టర్ ఎస్ బేబీ రమణి, పర్యవేక్షించారని అన్నారు. నిఖిల్, రవి, మల్లీశ్వరి, దీపకళ, వర్షితులు పరిశోధనలో పాల్గొన్నారని అన్నారు. "సామాజిక ప్రయోజనాలలో గ్రంథాలయాల పాత్ర" అనే అంశంపై పరిశోధన వ్యాసం చేయడానికి విద్యార్థులు ముందుకు రావడం సంతోషంగా ఉన్నదని వడ్లూరి శ్రీనివాస్ అన్నారు. గ్రంథాలయ టూర్ లో భాగంగా విద్యార్థులకు సామాజిక విలువైన సమాచారము ఉండే పుస్తకాలను ప్రధానం చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులతో గ్రంథాలయ టూరులో వైస్ ప్రిన్సిపాల్ తోపాటు కళాశాల లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

